పర్యవసానంగా వారి మీద మహా విపత్తును పంపి వారందరినీ నాశనంచేశాడు.

وَلَا يَخَافُ عُقْبٰهَا ﴿١٥﴾

15. మరియు ఆయన (అల్లాహ్)కు దాని పర్యవసానాన్ని గురించి భయం లేదు![1]

## 92. సూరహ్ అల్-లైల్

سُوْرَةُ اللَّيْلِ

అల్-లైల్: The Night, రాత్రి, దీనిపేరు మొదటి ఆయత్‌నుండి తీసుకోబడింది. అవతరణాక్రమంలో బహుశా ఇది తొమ్మిదవ మక్కా సూరహ్. ఇందులో **21** ఆయతులు ఉన్నాయి.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

وَالَّيْلِ اِذَا يَغْشٰى ﴿١﴾

1. క్రమ్ముకొనే రాత్రి సాక్షిగా!

وَالنَّهَارِ اِذَا تَجَلّٰى ﴿٢﴾

2. ప్రకాశించే పగటి సాక్షిగా!

وَمَا خَلَقَ الذَّكَرَ وَالْاُنْثٰٓى ﴿٣﴾

3. మరియు మగ మరియు ఆడ (జాతులను) సృష్టించిన ఆయన (అల్లాహ్) సాక్షిగా!

اِنَّ سَعْيَكُمْ لَشَتّٰى ﴿٤﴾

4. వాస్తవానికి, మీ ప్రయత్నాలు నానా విధాలుగా ఉన్నాయి;[2]

فَاَمَّا مَنْ اَعْطٰى وَاتَّقٰى ﴿٥﴾

5. కాని ఎవడైతే (దాన ధర్మాలు) చేస్తూ దైవభీతి కలిగిఉంటాడో!

وَصَدَّقَ بِالْحُسْنٰى ﴿٦﴾

6. మరియు మంచిని నమ్ముతాడో![3]

فَسَنُيَسِّرُهٗ لِلْيُسْرٰى ﴿٧﴾

7. అతనికి మేము మేలుకొరకు దారిని సులభం చేస్తాము.[4]

---

వారందరూ శిక్షార్హులే! కాబట్టి వారందరూ నాశనం చేయబడ్డారు.

1. ఏదైన ఇతర గొప్ప శక్తి ప్రతీకారం తీసుకుంటుందేమోనన్న భయం అల్లాహ్ (సు.తా.)కు లేదు. ఆయన (సు.తా.)కు సరిసమానమైన, లేక ఆయన (సు.తా.) కంటే పెద్దశక్తి అనేది ఏదీ లేదు. ఆయన (సు.తా.) మీద ఎవ్వరూ ప్రతికారం తీర్చుకోలేరు.

2. చూడండి, 91:8.

3. వ్యాఖ్యాతల అభిప్రాయంలో ఈ ఆయత్ అబూబక్ర్ 'సిద్దీఖ్ (ర'ది.'అ.)ను గురించి అవతరింపజేయబడింది. అతను ఆరుమంది బానిసలకు స్వాతంత్ర్యం ఇప్పించారు. వారు తమ ముష్రిక్ నాయకుల విపరీత బాధలకు గురిఅయి ఉండిరి. (ఫ'త్హ్ అల్-ఖదీర్).

4. చూడండి, 87:8.

وَاَمَّا مَنۡۢ بَخِلَ وَاسۡتَغۡنٰى ۙ‏

8. కాని ఎవడైతే పిసినారితనం చేస్తూ, నిర్లక్ష్యవైఖరి అవలంబిస్తాడో![1]

وَكَذَّبَ بِالۡحُسۡنٰى ۙ‏

9. మరియు మంచిని అబద్ధమని తిరస్కరిస్తాడో!

فَسَنُيَسِّرُهٗ لِلۡعُسۡرٰى ؕ‏

10. అతనికి మేము చెడుకొరకు దారిని సులభం చేస్తాము.

وَمَا يُغۡنِىۡ عَنۡهُ مَالُهٗۤ اِذَا تَرَدّٰى ؕ‏

11. మరియు అతడు నశించిపోయినప్పుడు, అతని ధనం అతనికి ఏవిధంగ ఉపయోగపడుతుంది?

اِنَّ عَلَيۡنَا لَـلۡهُدٰى ۖ‏

12. నిశ్చయంగా, సన్మార్గం చూపడం మా పని!

وَاِنَّ لَـنَا لَلۡاٰخِرَةَ وَالۡاُوۡلٰى‏

13. మరియు నిశ్చయంగా, ఇహపరలోకాల (ఆధిపత్యం) మాకే చెందినది.

فَاَنۡذَرۡتُكُمۡ نَارًا تَلَظّٰى ۚ‏

14. కాబట్టి నేను మిమ్మల్ని ప్రజ్వలించే అగ్నిని గురించి హెచ్చరించాను.

لَا يَصۡلٰٮهَاۤ اِلَّا الۡاَشۡقَى ۙ‏

15. పరమ దౌర్భాగ్యుడు తప్ప, మరెవ్వడూ అందులో కాలడు!

الَّذِىۡ كَذَّبَ وَتَوَلّٰى ؕ‏

16. ఎవడైతే (సత్యాన్ని) తిరస్కరించి (దాని నుండి) విముఖుడవుతాడో!

وَسَيُجَنَّبُهَا الۡاَتۡقَى ۙ‏

17. కాని దైవభీతి గలవాడు దాని నుండి (ఆ అగ్ని నుండి) దూరంగా ఉంచబడతాడు!

الَّذِىۡ يُؤۡتِىۡ مَالَهٗ يَتَزَكّٰى‌ ۚ‏

18. అతడే! ఎవడైతే, పవిత్రుడవటానికి తన ధనం నుండి (ఇతరులకు) ఇస్తాడో!

وَمَا لِاَحَدٍ عِنۡدَهٗ مِنۡ نِّعۡمَةٍ تُجۡزٰٓى ۙ‏

19. కాని అది, వారు అతనికి చేసిన ఏ ఉపకారానికి బదులుగా గాక;

اِلَّا ابۡتِغَآءَ وَجۡهِ رَبِّهِ الۡاَعۡلٰى‌ ۚ‏

20. కేవలం మహోన్నతుడైన తన ప్రభువు ప్రసన్నతను పొందడానికి మాత్రమే అయితే!

وَلَسَوۡفَ يَرۡضٰى‏

21. మరియు అలాంటివాడే తప్పక సంతోషిస్తాడు.[2]

---

1. చూడండి, 96:6-7.

2. మరొక తాత్పర్యం: "మరియు త్వరలోనే అల్లాహ్ (సు.తా.) కూడా (అతనితో) సంతుష్టుడౌతాడు."